తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
21 ఆగస్టు 2024
పేజీలు : 08
Follow :

# ఇంద్రేశంలో ఇష్టా 'రాజ్యం'





## బహుళ అంతస్థులకు అంతులేని అడ్డదారులు

### పెట్రేగిపోతున్న రియల్ ఎస్టేట్ మాఫియా

రాకపోకలు, డ్రైనేజీ, పార్కింగ్ సమస్యలకు పరిష్కారం చూపేదెవరూ?





- ప్రతి స్లాబ్‌కూ అనధికారికంగా రేటు ఫిక్స్
- జేబులు నింపుకుంటున్న పంచాయతీ, రిజిస్ట్రేషన్ అధికారులు
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్, డీపీఓ వెంటనే స్పందించాలని డిమాండ్లు



వివరాలు 6లో..

# ఎమ్మెల్యే పదవి మరింత భాద్యతను పెంచింది



- పేట ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి
- జిల్లా కేంద్రంలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

నియోజకవర్గ ప్రజలు తనకు ఇచ్చిన ఎమ్మెల్యే పదవి ఎంతో భాద్యతను పెంచిందని దానిని మరింత భాద్యతగా భావించి వారికి మేలు చేసే మంచి పనులు చేస్తూ వారికి మరింతగా సేవ చేస్తానని నారాయణపేట ఎమ్మెల్యే డా.చిట్టెం.పర్ణిక రెడ్డి అన్నారు.నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం. పర్ణిక రెడ్డి జన్మదినాన్ని మంగళవారం జిల్లా కేంద్రంలోని మెట్రో ఫంక్షన్ హాల్ లో పార్టీ నాయకులు, అభిమానుల,మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా తనపై చూపిస్తున్న వెల కట్టలేని ఇంతటి మీ అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు.

మిగతా6లో

# పెండింగ్ కేసులపై నెల వారి సమీక్ష

- ప్లాన్ ఆఫ్ యాక్షన్‌తో పని చేయాలి
- గ్రామాల్లో సిసి కేమెరాల సంఖ్య పెంచాలి
- విజిబుల్ పొలిసింగ్‌తో విదులు నిర్వహించాలి
- నేరాలు తగ్గేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలి
- జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి



**మెదక్ బ్యూరో, ఆగస్టు 20(జనంసాక్షి):**

మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి. ఉదయ్ కుమార్ రెడ్డి జిల్లా సిబ్బందితో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..రాబోయే వినాయక పండగ సందర్భంగా తీసుకోవాల్సిన చర్యలను గురించి సిబ్బందికి వివరించారు.

మిగతా6లో

# తప్పుల్లేని ఓటరు జాబితాకు సహకరించాలి

### రాజకీయ పార్టీలను కోరిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి,ఆగష్టు20(జనంసాక్షి):**

2007 జనవరి, 1 కంటే ముందు జన్మించిన వారు కొత్తగా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవచ్చని, తప్పుల్లేని ఓటరు జాబితా సిద్దం చేయడం కోసం అధికార యంత్రాంగానికి రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కోరారు.

మిగతా6లో





## నవోదయలో సద్భావన దినోత్సవం

**బిజినేపల్లి ఆగస్టు 20 (జనం సాక్షి)**

స్వర్గీయ మాజీప్రధాని రాజీవ్ గాంధీ జయంతి ని పురస్కరించుకొని మండలంలోని వట్టెంజవహర్ నవోదయ విద్యాలయంలో మంగళవారం నాడు సద్భావన దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ పి.భాస్కర్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ జి జానకి రాములు, మంజుల, భారతి, బాలాజీ నాయక్, భాస్కరాచారి తదితరులు ప్రసంగించారు. అనంతరం ఎన్సిసి, విద్యార్థులు మొక్కలు నాటారు.



## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్

**మహబూబ్ నగర్ ఆగస్టు 20 (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం బ్రహ్మ కుమారీస్ మహబూబ్ నగర్ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి బహెన్ జీ మహాదేవి, డికె సరళ, డికె రూప రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ సంఘ సభ్యులు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ పాల్గొన్నారు.



## విద్యుత్ శాఖ నుండి మంజూరైన పరిహారం చెక్కును అందజేసిన మంత్రి

**హుస్నాబాద్, ఆగస్ట్ 20,(జనంసాక్షి):**

హుస్నాబాద్ పట్టణంలోని 7 వ వార్డ్ కి చెందిన సయ్యద్ సాధిక్ (6) ఈ సంవత్సరం జనవరి 27న విద్యుత్ షాక్‌తో మరణించడంతో విద్యుత్ శాఖ నుండి మంజూరైన పరిహారం చెక్కును మంగళవారం వారి కుటుంబ సభ్యులకు మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా 5 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు ఏడీఈ శ్రీనివాస్, ఏఈ శశిధర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ చిత్తారి పద్మ ఉన్నారు.

## అర్హులందరికీ రుణమాఫీ

### సహాయ వ్యవసాయ సంచాలకులు భిక్షపతి

**కోహీర్, ఆగస్టు 20 (జనం సాక్షి)**



అర్హులైన రైతులు అందరికీ రుణ మాఫీ జరుగుతుందని జహీరాబాద్ వ్యవసాయ సహాయ సంచాలకులు భిక్షపతి తెలిపారు. మంగళవారం ఆయన మండల కేంద్రమైన కోహీర్ రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో రైతులను ఉద్దేశించి మాట్లాడారు. బ్యాంకులో రైతు లేదా వారి కుటుంబ సభ్యుల రుణం రెండు లక్షలకు మించి ఉంటే రుణ మాఫీ జరగలేదని తెలిపారు. అదనపు రుణాన్ని చెల్లించే తేదీని త్వరలో తెలియచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్, ఏఈవో లు శ్రీనివాస్, సంధ్య, వేదవతి, మౌనిక, సవిత, స్వాతి, రైతులు పాల్గొన్నారు.

# శ్యామల సేవలు..ఎంతో స్ఫూర్తిదాయకం

**న్యాల్ కల్, ఆగస్టు 20, (జనం సాక్షి) :**

పదిన్నర సంవత్సరాల పాటుగా న్యాల్ కల్ మండలంలోని మిర్జాపూర్ (బి) ప్రాథమిక, సిఆసి ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య కేంద్రం సమన్వయ కర్తగా విధులు నిర్వహిస్తున్న శ్యామల తోటి సిబ్బందికి ఎంతో స్ఫూర్తిదాయకమని, వృత్తినే దైవంగా భావిస్తూ రోగులకు నిరంతరం సేవలు అందించడం ఎంతో అభినందనీయమని మిర్జాపూర్ (బి) వైద్యాధికారి డాక్టర్ చక్రవర్తి గౌతమ్ పేర్కొన్నారు. ఆసుపత్రిలో విధులు నిర్వహించిన శ్యామల హైదరాబాద్ కు బదిలీ కావడంతో మంగళవారం ఆస్పత్రి సిబ్బంది, పలువురు ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు ఘనంగా వీడ్కోలు పలికి సత్కరించారు. ఓ వైపు ఆరోగ్య ఉన్నత అధికారులతో మరో వైపు ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన శ్రేణులు, స్థానిక సిబ్బంది, యువకులతో కలిసి ఎప్పటికప్పుడు చర్చించి, సమన్వయంతో రోగులకు సేవలు అందించడంలో పిహెచ్ఎన్ "శ్యామల స్ఫూర్తి".. ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. విధి నిర్వహణలో ఏ మాత్రం అలసత్వం వహించకుండా తన విధులను బాధ్యతగా స్వీకరించి కష్టంగా కాకుండా ఎంతో ఇష్టంగా భావించి విధులు నిర్వహించే స్వభావం ఆమెదన్నారు. ఆసుపత్రి సిబ్బంది, పలువురు శ్యామల సేవలను కీర్తించారు. ఆసుపత్రి సిబ్బంది, ఏఎంఎంలు,



ఆశా వర్కర్లు, పలువురు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, వీడ్కోలు సభలో పాల్గొని సత్కరించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది నరేందర్, మల్లికార్జున్, రేణుక, వినోద్, పీటర్ రాజు, శ్రీనివాస్, జయకుమార్, పాల్గొన్నారు.

# ఈనెల 29 నుండి మండల స్థాయి యస్‌జిఎఫ్ క్రీడలు

**తూప్రాన్ ఆగస్టు 20 (జనం సాక్షి):**

ఈ నెల 29,30,మరియు 31 తేదీలలో తూప్రాన్ మండల స్థాయి యస్.జి.ఎఫ్ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని మెదక్ జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్ గంగాల తెలిపారు. మంగళవారం రోజున స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయులతో క్రీడల నిర్వహణ నిమిత్తం సన్నాహక సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన తెలిపారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వతి సత్యనారాయణ గారు ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడల నిర్వహణతో పాటు క్రీడాకారులు మంచి నైపుణ్యం సాధించి రాష్ట్ర, జాతీయ స్థాయికి




ఎదిగేలా వ్యాయామ ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. అనంతరం మండలంలో గల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు సమావేశమై మండల స్థాయి క్రీడోత్సవాలను ఈ నెల 29 నుండి 31 వరకు 3 రోజుల పాటు నిర్వహించడానికి నిర్ణయించినట్లు తెలిపారు. బాల బాలికలకు అండర్ 14 మరియు అండర్ 17 విభాగంలో క్రీడలు నిర్వహించడం జరుగుతుంది. ఆగస్టు 29న వాలీబాల్, 30న ఖోఖో, 31న కబడ్డీ క్రీడలను నిర్వహించడం జరుగుతుందని, క్రీడోత్సవాలలో పాల్గొనే క్రీడాకారుల జట్ల వివరాలను ఈ నెల 27వ తేదీలోగా స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సరోజినికి యస్.జి.యఫ్ గేమ్స్ ఫీ చెల్లించిన డిడి జిరాక్స్ కాపీ జత చేసి అందజేయాలని తెలిపారు. సమావేశంలో ఫిజికల్ డైరెక్టర్ సరోజినీ, వ్యాయామ ఉపాధ్యాయులు బాలేష్, శైలెందర్, శ్రీధర్ గౌడ్, నవీన్, సురేష్, శేఖర్, యం.డి.ఇర్ఫాన్, మహేష్,బాలరాజు పాల్గొన్నారు.

## మహిళలకు మోడీ పాలనలో రక్షణ లేదు

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్

**హుస్నాబాద్, ఆగస్ట్ 20,(జనంసాక్షి):**



ఇటీవల కలకత్తాలో జూనియర్ డాక్టర్ పై జరిగిన అత్యాచారం హత్య చేసిన సంఘటనపై సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ మంగళవారం వి లే ఖ రు ల తో మాట్లాడుతూ కలకత్తాలో ఈనెల9న రాత్రి జూనియర్ డాక్టర్ పై రాత్రి మూడు గంటల సమయంలో అత్యాచారం హత్య జరిగిన సంఘటన దేశ ప్రజలను కుదిపేసిందని దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్నా మహిళలకు ఇంకా స్వాతంత్ర్యం రాలేదని జూనియర్ డాక్టర్ అత్యాచారానికి హత్యకుగురి అయినప్పటికీ ఆమెనే ఆత్మహత్య చేసుకుందని తల్లిదండ్రులకు తప్పుడు సమాచారం ఇవ్వడం ఏమిటని గడిపె మల్లేశ్ ప్రశ్నించారు. ఢిల్లీలో నిర్భయ ఘటన బస్సులో జరిగిన జూనియర్ డాక్టర్ పై ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక మంది సిబ్బంది జనాలు కలిగి ఉన్న ప్రదేశంలో ఇలాంటి సంఘటన జరగడం చాలా బాధాకరమైన విషయమని డాక్టర్ లు నిర్వహించిన శవ పరీక్ష రిపోర్ట్ ప్రకారం అత్యాచారం పాల్పడిన వారి ఇంట్లో ఇంకా ఇద్దరు ముగ్గురు ఉండొచ్చునే డాక్టర్లు ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం తెలుస్తుందన్నారు. అత్యాచారం చేసి హత్యకు పాల్పడిన వారిని బహిరంగంగా ఉరి తీయాలని ఇలాంటి సంఘటనలు మరోసారి ఎక్కడ కూడా జరగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా కఠినతరమైన చట్టాలను తేవాలని గడిపె మల్లేశ్ డిమాండ్ చేశారు.



## ఉపాధ్యాయులకు ఇన్నోవేషన్ అవార్డు

**నాగలిగిద్ద, ఆగస్టు 20 (జనం సాక్షి)**

తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు ఇన్నోవేషన్ అవార్డును దక్కించుకు న్నారు. తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ నిర్వహిం చిన ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి జిల్లా నుంచి ఉపాధ్యా యుడు నాగరాజు పిజిటి కెమిస్ట్రీకి బెస్ట్ అచీవ్మెంట్ సర్టిఫికెట్‌ను ఆరోగ్యవైద్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా అవార్డు అందుకు న్నారు. ఈ వేడుకలో జిల్లా సైన్స్ ఆఫీసర్ సిద్దా రెడ్డి, జిల్లా ఇన్నోవేషన్ సెల్ కోర్డినేటర్ సాయి శ్రీజ పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం

**నాగలిగిద్ద, ఆగస్టు 20 (జనం సాక్షి)**



నాగలిగిద్ద మండలంలోని ముక్తపూర్ గ్రామ ప్రైమరీ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని దాతలు ముందుకు వచ్చారు. అందులో భాగంగా విద్యార్థులకు మంగళవారం రూ.6 వేల రూపాయల విలువ గల నోట్ బుక్స్,పెన్నులు, పెన్సిల్స్ ను అదే స్కూల్ లో పనిచేస్తున్న రమేష్ టీచర్ క్వాంటెల్ కంపెనీ ఫైనాన్స్ మేనేజర్ రాజ్ కుమార్ ను అడగగానే వెంటనే స్పందించి సహాయం చేశారు.ఈ సందర్భంగా ప్రాధానో ఉపాధ్యాలు బాబు శెట్టి,ఉపాధ్యాయులు లింగమేశ్వర్, సంగమేశ్వర్ విద్యార్థులు మరియు తల్లి దండ్రులు చాల సంతోషించి దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# త్వరలోనే ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధిస్తాం

**పిఆర్‌టియుటిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి జనార్దన్ రెడ్డి**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
త్వరలోనే ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ పిఆర్‌టియు సాధిస్తుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వై.జనార్ధన్ రెడ్డి అన్నారు. పిఆర్‌టియుటిఎస్ సభ్యత్వ పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉట్కూరు మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లు, చిన్న పొర్ల, పులిమామిడి, ఎడివెల్లి, కొల్లూర్, పెద్ద పోర్ల, చిన్న పొర్ల, ఉర్దూ మీడియంలలో సభ్యత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధింపబడతాయని ముఖ్యమంత్రి అధికారు



లను సర్వీస్ రూల్స్‌కు సంబంధించిన గైడ్లెన్స్ సిద్ధం చేయాలని ఆదేశించారని, దీని ద్వారా ఉపాధ్యాయులు, జూనియర్ కాలేజీ లెక్చరర్‌గా, ఎంఈఓలుగా, డిప్యూటీ ఈవోలుగా, డీఈవోలుగా మరియు ఏడీలుగా పదోన్నతి పొందడానికి మార్గం సుగమవుతుందని ఉపాధ్యాయుల చిరకాల కోరిక నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పారిశుద్ధ కార్మికుల నియామకం, ఉచిత విద్యుత్తు, పెండింగ్ బిల్లుల మంజూరి విషయంలో సానుకూల నిర్ణయాన్ని తీసుకున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలి యజేస్తూ పెండింగ్లో ఉన్న 5 డిఏ లను, పిఆర్సిపై తగిన ఉత్తర్వులు త్వరలోనే వస్తుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు నగదు రహిత చికిత్స అందించే విధంగా నూతన హెల్త్ స్కీమ్ త్వరలోనే ముఖ్యమంత్రి చేత ఉత్తర్వులు ఇప్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పదోన్నతులు బదిలీలు కల్పించినందుకు గాను ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి భాస్కర్, జిల్లా సహా అధ్యక్షులు పి. అనిల్ కుమార్, నాయకులు సబ సుల్తానా, ఫజల్, ఆనంద్, సత్యపాల్, నర్సింహా రెడ్డి, వెంకటప్ప, సలాం, రాజశేఖర్, శ్రీనివాస్ నాయక్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## ఎస్పికి రాఖీ కట్టిన బ్రహ్మకుమారిలు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
జిల్లా ఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఉదయం ఎస్పీ యోగేష్ గౌతమ్ కు బ్రహ్మకుమారీ సిస్టర్స్ రాఖీలు కట్టి, స్వీట్స్ పంచి శుభాకాంక్షలు తెలిపారు.సందర్భంగా ఎస్పీ వారికి ధన్యవాదాలు తెలిపి, జీవితాంతం తమకు అండగా ఉండాలని ఆడబిడ్డలు తమ అన్నదమ్ములకు అనురాగంతో చేతికి రక్షాబంధనాన్ని కట్టడం గొప్ప సందర్భం అని అన్నారు. దేశవ్యాప్తంగా జరుపుకునే రక్షాబంధన్ పండగ సోదరా భావానికి ప్రతిక అని తెలిపారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలోని విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి బ్రహ్మకుమారి సిస్టర్ రాఖీలు కట్టి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు.

## పూర్వారాధనతో ఘనంగా ప్రారంభమైన రాఘవేంద్ర స్వామి ఆరాధనోత్సవాలు

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కేంద్రంలోనీ పరిమళపురం వీధిలో గల శ్రీ గురు రాఘవేంద్ర స్వామి దేవాలయంలో స్వామివారి 353వ ఆరాధన ఉత్సవాలు మంగళవారం పూర్వారాధనతో ఘనంగా ప్రారంభం అయ్యాయి. కన్నుల ఈసందర్బంగా సుప్రభాతం, నిర్మల్యం, పంచామృతాభిషేకం, మహాపూజ,తులసి అర్చన, శ్రీరాఘవేంద్ర స్వామివారి అష్టోత్తరపారాయణం, మహా నైవేద్యం, ఆస్తోదకం, అలంకారపంక్తి, భజన, పల్లకిసేవా డోలోత్సవం, మహా మంగళహారతి, సర్వసేవా, సర్వదర్శనం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జ్యోతిష్య పండితులు విద్వాన్ అనిల్ దేశాయి దార్మిక ప్రవచనం



చేస్తు కొలిచే వారికి కొంగు బంగారమై విరాజిల్లుతు నిత్యపూజలు అందుకొంటున్న శ్రీ రాఘవేంద్ర స్వామి సేవలు అపారమని అన్నారు.ప్రతి ఒక్కరు స్వామి వారి సేవాలో తరించాలని ఉద్భోధించారు. కార్యక్రమంలో అర్చకులు నర్సింహా చారి ధరణి ధర్, శేషు ,నర్సింహా నారాయణ్ రావ్ ,వేణు, ప్రహల్లద ప్రసాద్ ,సంజీవ్ గోపాల్ రెడ్డి రాఘవేంద్ర సేవా సమితి సభ్యులు మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకొని పెండింగ్‌లో ఉన్నవారు రెగ్యులరైజ్ చేసుకోవచ్చు

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
లే అవుట్ల రెగ్యులరైజేషన్ పథకం కింద లే అవుట్‌ల రెగ్యులరైజేషన్ కై 2020 వరకు దరఖాస్తులు వేసుకొని పెండింగ్‌లో ఉన్నవారు ప్రస్తుతం వాటిని రెగ్యులరైజ్ చేసుకోవచ్చని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తెలిపారు. ఇందుకుగాను ఇరిగేషన్, రెవెన్యూ, స్థానిక సంస్థల సంయుక్త బృందాలు సర్వే నిర్వహిస్తున్నాయని తెలిపారు. పెండింగ్ లేఅవుట్ల రెగ్యులరైజేషన్ విషయమై ఇరిగేషన్, రెవిన్యూ, మున్సిపల్, పంచాయతీ బృందాలు మున్సిపాలిటీ లేదా గ్రామాలలో సందర్శనకు వచ్చిన సమయంలో గతంలో దరఖాస్తుదారులు ఇచ్చిన ఫోన్ నంబర్‌కు ఫోన్ చేస్తారని, దరఖాస్తుతో పాటు అప్ లోడ్ చేసిన అన్ని ధ్రువపత్రాలు సరైనవిగా ఉన్నట్లయితే లే అవుట్లు రెగ్యులరైజేషన్ చేస్తారని, ఒకవేళ ఏవైనా ధ్రువపత్రాలు



లేనట్లయితే సంబంధిత దరఖాస్తుదారులు వారు అడిగిన ధ్రువపత్రాలు ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసినట్లయితే రెగ్యులేషన్ చేస్తారని తెలిపారు. ప్రజలు సర్వే బృందాలకు సహకరించి వారి వారి లేఔట్లను రెగ్యులర్ చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. ఎల్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్‌కు సంబంధించి సందేహాలకై హెల్ప్ లైన్ నెంబర్ 08542241165కు ఫోన్ చేయవచ్చని ఆయన సూచించారు.

## కన్నుల పండుగలా చౌడేశ్వరి మాత అఖండ జ్యోతుల ఊరేగింపు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
ప్రతి శ్రావణ మాసంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోనీ బ్రాహ్మణ వాడి తొగట వీర క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే చౌడేశ్వరి మాత అఖండ జ్యోతుల ఊరేగింపు మంగళవారం కనుల పండువగా జరిగింది. భక్తులు మేళతాళలతో భజన సంకీర్తనలతో పుర



వీదుల మీదుగా వైభవంగా నిర్వహించారు.అంతకు ముందు దేవాలయంలో అమ్మవారికి సుప్రభాతం, కుంకుమార్చన, పంచామృతాభిషేకం, విశేషపూజలతోపాటు పుష్పాలంకరణ, మహా మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. తోగుట వీరక్షత్రియసంఘం సభ్యులు,భక్తులు మహిళలు పట్టణప్రజలు అమ్మవారినిదర్శించుకున్నారు.

## ఉట్కూరు ఎస్సై ఏఈఓకు సన్మానం

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
ఉట్కూరు మండలం నూతన ఎస్సై కృష్ణంరాజును, వ్యవసాయ అగ్రికల్చర్ ఏఈఓ స్వప్నను ఉట్కూరు మండలం పెద్ద జట్రం గ్రామం మాజీ ఎంపిటిసి కిరణ్ కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంలో గ్రామ మాజీ వార్డు మెంబర్ వీరారెడ్డి



ఆంజనేయులు గ్రామ పెద్దలు రైతులు తదితరులు అందరు కలిసి సన్మానంలో పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించినం అభిమన్యు రెడ్డి

**బాలనగర్ ఆగస్టు 20 (జనం సాక్షి)**
రాజాపూర్ మండలంలో నర్సింగ్ తాండ గ్రామ పంచాయతీలోని ఇబ్రహీంపల్లి గ్రామనికి చెందిన మొగిలి బాలమ్మ(75) అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపిటిసి, బిఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అతని కుటుంబ సభ్యులను ఓదార్చి, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5 వేల



రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మొగిలి మహిపాల్, వార్డ్ సభ్యులు లక్ష్మయ్య, యాదయ్య, చెన్నయ్య, యువసేన నాయకులు జంగయ్య, యాదయ్య, ప్రవీణ్, కేశవులు గ్రామ పెద్దలు చెంద్రయ్య, జంగయ్య, మల్లేష్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, యువసేన సభ్యులు పాల్గొన్నారు.

### ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన మగనూర్ ఎస్సై అశోక్ బాబు

**మాగనూర్ ఆగస్టు 20(జనం సాక్షి):**
మాగనూరు నూతన ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న ఎస్సై అశోక్ బాబు మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతం ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపి మాగనూరు మండలంలో శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ప్రజా సమస్యల పరిష్కరించే విధంగా చూడాలని సూచించారు. ఇంతకు ముందు మాగనూరు ఎస్సైగా ఉన్న అబ్దుల్ ఖాదర్ లాంగ్ లీవ్‌లో వెళ్లడం వల్ల జడ్చర్ల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న అశోక్ బాబు మాగనూరు ఎస్సైగా వచ్చారు.



### మృతునికుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**బిజినేపల్లి ఆగస్టు 20 (జనం సాక్షి)**
మండల కేంద్రానికి చెందిన మేకల రోశయ్య 58. అనే వ్యక్తి అనారోగ్యంతో మంగళవారం ఉదయం మృతి చెందాడు మృతుని కుటుంబాన్ని మండల టిఆర్ఎస్ నాయకులు నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట దాసరాజు సాయి, ఆనంద్ రెడ్డి, రిజ్వాన్, ప్రశాంత్ తదితరులున్నారు.





## జర్నలిస్టుల నూతన గృహాలను సందర్శించిన నిరంజన్ రెడ్డి

**వనపర్తి,ఆగస్టు 20 (జనంసాక్షి):**

వనపర్తి పట్టాణానికి చెందిన పలువురు జర్నలిస్టులు నిర్మించుకున్న నూతన గృహాలను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం సందర్శించారు. వివిధ పత్రికల్లో జర్నలిస్టులుగా పనిచేస్తున్న పోతుల రాము (దిశ), శ్రీనివాసరావు (వెలుగు), అమరేందర్ గౌడ్ (ఈనాడు) కొత్తగా కట్టుకొని, గృహ ప్రవేశాలు చేసుకున్న సందర్భంగా వారికి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. నిరంజన్ రెడ్డి వెంట బీఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్ ,నాయకులు దేవర్ల నరసింహ, చిట్యాల రాము, తోట. శ్రీను తదితరులు ఉన్నారు.



## భారీ వర్షానికి కొట్టుకుపోయిన రోడ్డు

**శ్రీరంగాపూర్ ఆగస్టు 20 (జనం సాక్షి)**

సోమవారం కురిసిన భారీ వర్షానికి పెబ్బేరు - కొల్లాపూర్ రోడ్డు మార్గ మధ్యలో గల నిర్మాణ దశలో వున్న శేరుపల్లి వెంకటాపూర్ గ్రామాల మధ్యలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన డైవర్షన్ రోడ్డు పాక్షికంగా కొట్టుకు పోయి కొల్లాపూర్ నుండి పెబ్బేరుకు రాకపోకలు నిలిచిపోయాయి. ఇట్టి విషయంపై పెబ్బేరు మండల కాంగ్రెస్ శ్రేణుల బృందం పరిశీలించి వనపర్తి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను అదేశించారు. అందుకు అధికారులు పాక్షిక నిర్మాణం పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు సురేందర్ గౌడ్, వెంకటేష్ సాగర్, మండలం నాయకులు దయాకర్ రెడ్డి, బురమోని రాములు యాదవ్, రాంపూర్ సత్యా నారాయణ రెడ్డి, మాజీ డైరెక్టర్ రాములు, దాసరి రాములు, రాము తదితరులు పాల్గొన్నారు.



## మద్దూరు పట్టణ కేంద్రంలో శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి ఉత్సవాలు

**మద్దూరు ఆగస్టు 20 (జనం సాక్షి)**

మద్దూరు మండల కేంద్రంలో వెలసిన శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి ఉత్సవాలు బ్రహ్మాండంగా జరిగాయి. ఈ ఉత్సవాలను ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో వచ్చే రాఖీ పౌర్ణమి మరుసటి రోజు తోగుట వీర క్షత్రియులు నిర్వహిస్తూ ఉంటారు. ఉత్సవాలలో భాగంగా జ్యోతులను ఊరేగింపుగా తీసుకొని వీధులలో ఆడుతూ పాటలు పాడుతూ నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు ఉమ్మడి జిల్లాలో ఉన్నటువంటి తోగుట వీర క్షత్రియులు, మద్దూరు మండల తొగుట వీర క్షత్రియులు కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొంతం విఠల్, రథేష్, కరెంట్ బాలరాజు, మహదేవ్, రామకృష్ణ, బిచ్చయ్య, సిద్దు, నర్సింలు తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి నివాసంలో రక్షాబంధన్ సందడి

### రాఖీలు కట్టిన అక్కాచెళ్ళెళ్ళు

**వనపర్తి, ఆగస్టు 20 (జనంసాక్షి):**

రాఖీ పూర్ణిమ సందర్భంగా మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన స్వగ్రామం పాన్ గల్ నివాసంలో మంగళవారం రక్షాబంధన్ సందడి నెలకొంది .తమ స్వగ్రామాల నుంచి వచ్చిన ఆయన అక్కలు అనసూయమ్మ, , సుదర్శనమ్మ, బాలకిష్టమ్మతో పాటు చెల్లెలు శశిరేఖమ్మ రాఖీలు కట్టి సోదరుడి పట్ల వారికున్న అభిమానాన్ని చాటారు.కాగా తన కంటే పెద్ద వారైన



అక్కలకు పాదాభివందనం చేసి మాజీ మంత్రి వారి ఆశీస్సులు తీసుకున్నారు. చెల్లెలు శశిరేఖ అన్నను ఆలింగనం చేసుకొని ఆశీర్వచనాలు పొందారు. ఆడపడుచులందరికి రాఖిపండుగ శుభాకాంక్షలు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోదర, సోదరీమణుల ప్రేమ, అనురాగం, ఆత్మీయతలకు ప్రతీక రాఖీ పండుగ అని అన్నారు. అనుక్షణం సోదరుని క్షేమం కోరుకునే వారు తోబుట్టువులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి బావలు కూడా పాల్గొనడం విశేషం. కాగా తన స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా పాన్ గల్ గ్రామస్థులతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రిని కలిశారు.

# అట్టహాసంగా ప్రముఖ పారిశ్రామికవేత్త జూలూరు రమేష్ బాబు జన్మదిన వేడుకలు

**కల్వకుర్తి ఆగస్ట్ 20(జనం సాక్షి)**

ప్రముఖ పారిశ్రామికవేత్త నాగర్ కర్నూల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, కల్వకుర్తి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు జన్మదిన వేడుకలు మంగళవారం ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ, కల్వకుర్తి లయన్స్ క్లబ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రమేష్ బాబును శాలువాలతో ఘనంగా సత్కరించి కేకును కట్ చేయించారు, కల్వకుర్తి ఆర్టిసి బస్టాండ్ లో 400 మందికి అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ బాబు చేస్తున్న సామాజిక సేవలను నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి కల్మచర్ల రమేష్‌లు కొనియాడారు.రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని వారిద్దరు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అదనపు ప్రధాన కార్యదర్శి చిగుల్లపల్లి శ్రీధర్, గోవింద శ్రీనివాస్, కంది ప్రవీణ్, గుబ్బ కిషన్, పోలరాజు, పాపిశెట్టి శ్రీనివాస్, పూరి రమేష్, విజయ్ కుమార్, అప్పయ్యపల్లి శ్రీనివాస్, వాడకట్టు సంపత్, వీరేష్,



వెంకటేష్, మిర్యాల రాజయ్య, ఉప్పు ఆంజనేయులు, కోటాల గడ్డ రవి, మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, రవి గౌడు, తిరుపతయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రపంచ దోమల దినోత్సవం కార్యక్రమం

**వీపనగండ్ల, ఆగస్టు 20 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రపంచ దోమల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..దోమల వ్యాప్తి వలన కలిగే వ్యాధులు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, మెదడువాపు వంటి లాంటి అనేకమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అందుకే దోమల నివారణ



ప్రతి ఒక్కరూ బాధ్యతగా చేపట్టాలని మీ ఇంటి తోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా మీరు మీ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అదేవిధంగా కేశవులు హెల్త్ ఎడ్యుకేటర్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు చేతులు శుభ్రం చేసుకునే ఐదు పద్ధతులను క్లుప్తంగా వివరించి ప్రతి ఒక్కరు చేతులను శుభ్రం చేసుకొని ఆహార పదార్థాలు తినాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఏ.ఎన్.ఎం రామ చంద్రమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ వెంకటేష్, సి ఆర్ పి వెంకటేష్ పాల్గొన్నారు.

## కారు బోల్తా ఒకరి మృతి

**జోగిపేట్, ఆగస్టు 20(జానం సాక్షి)**

కారు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన జోగిపేటలో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది, పోలీసుల కథనం ప్రకారం జోగిపేటకు చెందిన సార వెంకటేశం కూతురు భర్త అభిలాష్‌తో హైదరాబాదు నుండి జోగిపేటకు రాఖీలు కట్టడానికి వస్తున్న క్రమంలో జోగిపేట బస్టాండ్ ఎదురుగా కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తాపడడంతో అందులో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి వారిని హుటాహుటిన హైదరాబాద్ తరలించారు, చికిత్స పొందుతూ అల్లుడు అభిలాష్ మృతి చెందారు, అతివేగమే ప్రమాదానికి దారితీసిందని పోలీసులు చెప్తున్నారు. కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు, ఎస్ఐ పాండు తెలిపారు.






## బంగ్లాదేశ్ హిందువులపై దాడులకు నీరసంగా జోగిపేట బంద్

**జోగిపేట, ఆగస్టు 20 (జనంసాక్షి)**

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా హిందూ సంఘాల ఆధ్వర్యంలో జోగిపేట పట్టణంలో బంద్ నిర్వహించారు. అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. హిందువులపై దాడులు ఆపాలని నినాదాలు చేసుకుంటూ క్లాక్ టవర్ నుండి ప్రారంభమైన ర్యాలీ పురవీధుల గుండా కొనసాగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, నాయకులు బిజెపి రాష్ట్ర నాయకులు సుభాష్ చందర్ రాష్ట్ర నాయకులు ప్రభాకర్ గౌడ్ నాయకులు ప్రభాస్ కుమార్, వెంకటేశం, గాజుల అనిల్, కడల రమేష్, శివ కుమార్, పూలుగుగోపి, ఆంజనేయులు యాదవ్, భూమయ్య, పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశాం

- సిద్దిపేట ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి
- ఇద్దరం పోటీ చేద్దాం
- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



**సిద్దిపేట టౌన్ ,ఆగస్టు 20(జనంసాక్షి)**

మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పై మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు నిప్పులు చెరిగారు. సిద్దిపేట పట్టణంలో మైనంపల్లి హనుమంతరావు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో రైతు రుణమాఫీ అభినందన ర్యాలీతో రోడ్ షో మీదుగా బిజెఆర్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం మీడియా మిత్రులతో మాట్లాడారు, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సీఎం రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రైతు రుణమాఫీ చేసి తీరుతాం, ఎవరైనా రైతులకు టెక్నికల్ సమస్య వల్ల రుణమాఫీ కాని పక్షంలో పరిష్కరించి రుణమాఫీ చేస్తామని అన్నారు, ఎమ్మెల్యే హరీష్ రావు ఇచ్చిన మాట ప్రకారం సిద్దిపేట ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని ఇద్దరం పోటీ చేద్దాం అని తను ఓడిపోతే రాజకీయాల్లో ఉండా నీవు ఓడిపోతే రాజకీయాల్లో ఉండోద్దు,రాష్ట్ర రాజకీయాల్లో మైనంపల్లి హనుమంతరావు లేదా హరీష్ రావు ఎవరో ఒక్కరే ఉండాలని ధ్వజమెత్తారు, రాజకీయాల్లో గెలుపు ఓటములు సర్వసాధారణం అని తను సెంచరీ చేయడానికి అయినా డక్ అవుట్ కావడానికి అయినా సిద్ధం హరీష్ రావు సిద్ధమా అని సవాల్ విసిరారు, సిద్దిపేట జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ అభినందన ర్యాలీ నిర్వహించారు, మెదక్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి అమరవీరుల కుటుంబానికి సీటు ఇద్దామని సిద్దిపేట ఎమ్మెల్యే రాజీనామా చేస్తే పోటీ చేద్దామని సవాల్ చేస్తే హరీష్ రావు ముందుకు రాలేదని గుర్తు చేశారు, టిఆర్ఎస్ నేతలకు రుణమాఫీ కావద్దని ఉందన్నారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణను ఉద్ధరించింది ఏమీ లేదని లక్షల కోట్లు కొల్లగొట్టారని మండిపడ్డారు. బిఆర్ఎస్ నాయకులు జైలుకు పోవడం ఖాయం అని అన్నారు, రంగనాయక సాగర్ పేరిట బీద రైతుల భూములు కొనుగోలు చేసి ఫామ్ వదులు కట్టుకున్న ఘనత హరీష్ రావుకి దక్కుతుందని అన్నారు, రైతుల వద్ద మూడు లక్షలకు ఎకరా చొప్పున కొనుగోలు చేసి డివిక్స్ఎన్ కంపెనీకి 15 లక్షలకు ఎకరం చొప్పున అమ్ముకొని వేల కోట్లు కుంభకోణానికి హరీష్ రావు అవినీతికి పాల్పడ్డారన్నారు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి సీఎం రేవంత్ రెడ్డి ఫోటో పెట్టాల్సిందేనని అన్నారు, అగ్గిపెట్టె దొరకలేదని హరీష్ రావు రాజకీయం చేస్తే శ్రీకాంత్ చారి ప్రాణ త్యాగం చేశాడని 12 వందల మంది అమరవీరుల ఉసురు కల్వకుంట్ల కుటుంబానికి హరీష్ రావుకు తాకుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, డిసిసి అధ్యక్షుడు తుంకుంట నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, గంప మహేందర్ రెడ్డి, బొమ్మల యాదగిరి, ధర్పల్లి చంద్రం మీసం నాగరాజు, పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ మహాత్మ భోగొండేశ్వర బోనాల మహెూత్సవం

**మొగుడాంపల్లి ఆగస్టు 20 (జనంసాక్షి)**

మొగుడాంపల్లి మండల ఇప్పేపల్లి గ్రామంలో కురుమ గొల్లల కుల దైవం శ్రీ భోగొండేశ్వర బోనాల ఊరరేగింపు కార్యక్రమం నిర్వహించారు. బోనాల వూరేగింపు కార్యక్రమంలో పోతు రాజుల వీణ్యాసాలు, చిన్న పిల్లల నృత్యలు, కోలాటం, భక్తులను అలరించాయి. అనంతరం గ్రామంలో ఉన్నటువంటి ముక్కోటి దేవతలయింటువంటి శ్రీ లక్ష్మి మత, ఊరడమ్మ గుడి వరకు మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లారు.



## ఆర్హెడ్ కానిస్టేబుల్స్‌కు ఎఆర్యస్ఐలుగా పదోన్నతి

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 20 (జనం సాక్షి)**

సంగారెడ్డి జిల్లాకు చెందిన 13 మంది ఎఆర్హెడ్ కానిస్టేబుల్స్‌కు ఎఆర్యస్ఐ లుగా మరియు 31 మంది ఎఆర్ కానిస్టేబుల్స్‌కు ఎఆర్హెడ్ కానిస్టేబుల్స్‌గా పదోన్నతి కల్పిస్తూ గౌరవ మల్టిజోన్-2 ఐజి వి.సత్యనారాయణ ఐపియస్ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ

**కంగ్టి ఆగస్టు 20 (జనంసాక్షి)**

కంగ్టి మండల కేంద్రంలో ఉన్న ఎరువుల దుకాణాన్ని మంగళవారం మండల ప్రత్యేక అధికారి ఏడిఏ నూతన్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటా మన్నారు. ప్రతి షాపులో స్టాక్ రిజిస్టర్ తప్పనిసరిగా మెయింటైన్ చేయాలని ఆయన ఆదేశించారు. ఫర్టిలైజర్ షాప్‌లో ఉన్న స్టాక్ ఏ కంపెనీకి చెందిన స్ప్రే మందులు ఉన్నదో వాటికి పైన ఉన్న వ్యాలిడిటీ డేట్‌ను పరిశీలించారు. సోయా పెసరి, మినుముల ఫార్ములా 4 ఇవ్వాలని సూచించారు. ఇవ్వడం వలన విత్తనాలు సైజును పెంచి అధిక దిగుబడి ఇస్తుందన్నారు,అనంతరం షాప్ లైసెన్స్ రెన్యువల్ చేయించుకోవడంతో పాటు రోజువారిగా రైతులకు విక్రయించే మందుల స్టాక్ రిజిస్టర్ అప్డేట్ చేయాలన్నారు. రైతులకు విక్రయించే మందుల వివరాలు కచ్చితంగా నోటీస్ బోర్డ్ షాపు ముందు ఉండాలని షాప్ డీలర్లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో షాప్ డీలర్లు తదితరులు ఉన్నారు.



## మనసుపెట్టి తీసే ప్రతి ఫోటో జీవ కల ఉట్టిపడుతుంది

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డిప్రతినిధి, ఆగస్టు 20(జనంసాక్షి)**

మంచి పెట్టి తీసే ప్రతి ఫోటో జీవ కల ఉట్టిపడేలా చేస్తుందని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, టిఎస్ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా ఎస్పి రూపేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రస్తుత చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేయడంలో ఫోటోలు ఎంతో కీలకంగా పని చేస్తూనే ఉన్నారని, ఫోటోలు సజీవ సాక్షాలుగా నిలుస్తున్నారని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్ళడంలో ఫోటోగ్రఫీ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రభుత్వ పథకాల ప్రజలకు చేరవేయడంలో ఫోటోలు ఎంతో కీలకం అని కలెక్టర్ అన్నారు. ఫోటోలు కు ప్రజలను చైతన్యపరిచి భావోద్రేకాలను కలిగించే శక్తి ఉంటుందని కలెక్టర్ అన్నారు. ప్రజా సమస్యలను ఛాయాచిత్రాల ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లను వీడియో ఫోటో జర్నలిస్ట్ లను కలెక్టర్ అభినందించారు. పర్యావరణం, ప్రకృతి, అభివృద్ధి పథకాల అమలు ప్రజల జీవన ప్రమాణాలు తెలిపే తదితర అంశాలలో ఫోటోగ్రాఫర్లు రాణించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.

**నిరంతర శ్రామికులు ఫోటో జర్నలిస్టులు: టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**



ప్రతి పనికి సమయ పరిమితి ఉంటుందని ఒక్క ఫొటో జర్నలిస్టు మాత్రం సమయ పరిమితి లేకుండా పగలు రాత్రి పని చేస్తూనే ఉంటాడని టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ మీటింగు హాల్‌లో వరల్డ్ ఫోటోగ్రఫీ డే నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ సమాచారాన్ని అందించడం, అవగాహన కల్పించడం, సమాజాన్ని ప్రశ్నించడం, మధుర స్మృతులు అందించడం, చరిత్రను చూపడం ఒక్క ఫోటోగ్రఫికే సాధ్యమని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ తొపాజీ అనంతకిషన్, యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణు, కొండాపురం జగన్, కూన సంతోష్, ఫోటో జర్నలిస్టులు మురళీ, కృష్ణ, అరిఫ్, సత్యం, సంతోష్, సతీష్, పవన్, నరహరి, కృష్ణ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి మహిళల ఫుట్బాల్ రన్నర్‌గా మెదక్ జిల్లా జట్టు ఎంపిక

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ బ్యూరో, ఆగస్టు 20(జనంసాక్షి):**

రాష్ట్రస్థాయి మహిళల ఫుట్బాల్ రన్నర్గా మెదక్ జిల్లా జట్టు ఎంపికైనట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి మెదక్ జిల్లా జట్టును జిల్లా తెలంగాణ ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16 నుండి 20వ తేదీ వరకు నిజాంబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి మహిళల ఫుట్బాల్ ఛాంపియన్షిప్‌లో రన్నరపుగా నిలిచిన ఉమ్మడి మెదక్ జిల్లా జట్టును జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తన చాంబర్లో క్రీడాకారులను, వీరితోపాటు జాతీయస్థాయిలో జూనియర్ ఫుట్బాల్ విభాగంలో బంగారు పథకం సాధించిన అంకిత్ ను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యం కల్పిస్తుంది అన్నారు. మెదక్‌లోని ఇందిరాగాంధీ స్టేడియం మరమ్మత్తులను ఇప్పటికే పూర్తి చేసి ఫుట్బాల్ క్రీడా మైదానాన్ని క్రీడాకారులకు అందుబాటులో తీసుకొచ్చామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జాతీయస్థాయిలో రాణించాలన్నారు. ఈ మధ్యనే క్రీడాకారుల అభ్యర్థుల మేరకు ఫుట్బాల్ మైదానం లెవలింగ్ చేయిస్తున్నట్లు వివరించారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుండి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న నగేష్ సంయుక్త కార్యదర్శి, శిక్షకులు ప్రకాష్, భాగ్యమ్మ, వినయ్ , బాణి మరియు ఫుట్బాల్ అకాడమీ సభ్యులందరినీ కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.



# ఇంద్రేశంలో ఇష్టా'రాజ్యం'..!

**పటాన్‌చెరు రూరల్, ఆగస్ట్ 20 (జనంసాక్షి)**

**ఒకవైపు 'హైడ్రా' వ్యవస్థ అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తుండగా.. 'గ్రేటర్' పరిధికి సమీపంలో ఉన్న ఇంద్రేశంలో 'అక్రమాలు' రాజ్యమేలుతున్నాయి. కేజీఎఫ్ సినిమాను మరిపించే రీతిలో గుట్టుచప్పుడుకాని బాగోతాలు సాగుతున్నాయి. 'రియల్' మాఫియాకు తోడు కిందిస్థాయి ప్రభుత్వ ఉద్యోగుల నుంచి ఉన్నతాధికారులదాకా ఇందులో భాగస్వామ్యమై ఉన్నారంటే.. ఏ లెవల్‌లో అక్కడ కార్యకలాపాలు నడుస్తున్నాయో అర్థమైపోతోంది. సర్కారు నిబంధనలకు విరుద్ధంగా, భవిష్యత్ పరిస్థితిని కూడా విస్మరించి యథేచ్ఛగా కట్టడాలు వెలుస్తుండటం సర్వత్రా ఆశ్చర్యపరుస్తోంది. విశేషమేమిటంటే.. కండ్లముందే వందల నిర్మాణాలు అక్రమరీతిలో, బుల్లెట్ స్పీడులో పుట్టుకొస్తున్నప్పటికీ సదరు తతంగాలు ఎవరికీ పట్టకపోవడం ప్రభుత్వ యంత్రాంగ పనికి అద్దం పడుతోంది..!**

## ఇరుకిరుకుగా.. ఇబ్బడిముబ్బడిగా..

ఇంద్రేశంలోని పీఎన్ఆర్ కాలనీ, నవ్య సెంట్రల్ హోమ్స్, పార్వతీపురం, ఆర్ కె హోమ్స్ తదితరా కాలనీల్లో వందల సంఖ్యల్లో అక్రమ కట్టడాలు కనబడుతున్నాయి. కేవలం 20 అడుగుల రోడ్లు ఉన్న కాలనీల్లో ముప్పైకిపైగా అపార్టుమెంట్లు ఉండటం తీవ్ర అసౌకర్యంగా మారిందని పలువురు వాపోతున్నారు. రాకపోకలు, డ్రైయినేజీ, పార్కింగ్ వంటి సమస్యలు తలెత్తుతున్నాయని, వీటికి పరిష్కారం చూపేదెవరని ప్రశ్నిస్తున్నారు. జీప్లస్2కు అనుమతులున్నచోట ఐదు, ఆరు చొప్పున అంతస్తులు నిర్మిస్తుండటం అక్రమాలకు నిదర్శనంగా మారాయి. ప్రతి స్లాబ్‌కు అనధికారికంగా రేట్లు ఫిక్స్ చేస్తున్న ఘనులు.. జిల్లా పంచాయతీ విభాగం, సబ్ రిజస్ట్రేషన్ అధికారులతో సమన్వయం చేసుకుని పనిసాగిస్తున్నట్టు ఆరోపణలొస్తున్నాయి. నిర్మాణాల అనంతరం పిటిన్ ఇంటి అసెస్‌మెంట్ నెంబర్ల జారీలోనూ చేతి'వాటాలు' ప్రదర్శిస్తుండటం కొసమెరుపు. పటాన్‌చెరు– దౌలతాబాద్ రోడ్‌లో ఇంద్రేశం పంచాయతీ పరిధిలో మెయిన్ రోడ్డు లో సెల్లార్లతో సహా నాలుగు ఐదు అంతస్తుల భవనాలు వెలుస్తున్నా పంచాయతీ కార్యదర్శి చోద్యం చూస్తున్నట్టు బాహటంగానే స్థానికులు గుర్రుమంటున్నారు. ఇంత చోద్యం చోటుచేసుకుంటున్నప్పటికీ ఈ భారీ అక్రమాల పట్ల జిల్లా పంచాయతీ అధికారులు మౌనమెందుకు ప్రశ్నిస్తున్నారో మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలింది.

## జవాబు'దారి'తనమేదీ..?

పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఇంద్రేశం పంచాయతీ పరిధిలో రోజురోజుకీ అక్రమాలు వెలుగుచూస్తున్నాయి. అధికారులు, స్థానిక నేతలు కలిసి అవినీతి బాగోతాలకు తెరతీస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా బహుళాంతస్తులు నిర్మిస్తున్నా.. అందినకాడికి దండుకోవడమే పరమావధిగా వ్యవహరిస్తున్నారు. సర్కారు నిబంధనలకు నీళ్లొదులుతున్నవారు బాగానే ఉన్నా.. పేద, మధ్య ప్రజానీకానికే నష్టం వాటిల్లుతోంది. కనీస వసతులకు నోచనివారు అధికారులను ఆశ్రయించినా 'చేతివాటం' లేనిదే పనులు సాగవు. పైపెచ్చు వసతుల్లేని నిర్మాణాల్లో ఎందుకు కొనుగోలు చేశారంటూ బెదిరిస్తుండటం గమనార్హం. అయితే ఈ అక్రమాల్లో స్థానిక నాయకుల నుంచి ప్రజా ప్రతినిధులతో పాటు పంచాయతీ సెక్రెటరీ నుంచి డిపిఓ వరకు అక్రమార్కుల డబ్బులతో చేతులు తడుస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. గత ప్రభుత్వంలో స్థానికంగా అధికారులకు ఫిర్యాదు చేస్తే కనీస చర్యలు తీసుకునేవారని, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అక్రమార్కులు ఇచ్చే డబ్బులకి ప్రభుత్వ యంత్రాంగం లొంగిపోతుందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటన చేసి ఇంద్రేశం పంచాయతీ పరిధిలో జరుగుతున్న అక్రమాలను ప్రోత్సహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నారు.

# ఎమ్మెల్యే పదవి మరింత భాద్యతను పెంచింది

**మొదటి పేజీ తరువాయి..**

ఎమ్మెల్యే హోదాలో మొదటిసారిగా జరుపుకునే ఈ జన్మదినం తనకు ఎంతో ప్రత్యేకమైనదన్నారు.ఇదే ఆగస్టునెలలో తనతో పాటు తన తండ్రి, తాత పుట్టినరోజు వేడుకలు జరుపుకొనేదాన్నరు. ఈ సందర్భంగా తన తండ్రి,తాతాను తలుచుకొని ఎమ్మెల్యే కన్నీటిపర్యంతమయ్యారు. నాపై మీరు చూపుతున్న ప్రేమభిమానాలు ఆశీస్సులు, దీవెనలు ఇలాగే ఎల్లవేళలా ఉండాలని కోరారు.రాబోయే నాలుగేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలను,వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కొకటిగా పరిష్కరించుకుంటూ వెళ్తానన్నారు. మాజీ డిసీసీ అధ్యక్షులు కుంభం. శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి గెలిచినా తర్వాత వారి తండ్రి, తాతల ఆశయన్ని నెరవేర్చుతూ నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం సాధించి ప్రజలగుండెల్లో శాశ్వతంగా స్థానం సంపాదించారన్నారు.

## పేట'ఎమ్మెల్యేను సన్మానించిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

పేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి జన్మదిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని మెట్రో గార్డెన్లో నిర్వహించిన వేడుకల్లో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మరియు మక్తల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంగం బండ నర్సింహారెడ్డి, గోపాల్ రెడ్డిలు పాల్గొని ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం. పర్ణిక రెడ్డి కి శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు.

## గజమాలతో ఘన సత్కారం..

ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్యన జిల్లా కేంద్రంలోని నర్సిరెడ్డి చౌరస్తాలో ఎమ్మెల్యే డా.చిట్టెం.పర్ణిక రెడ్డికి 'పేట'మున్సిపల్ చైర్మన్ గందే.అనసూయ చంద్రకాంత్ శాలువా,గజ మాలతో ఘనంగా సన్మానించారు.అదేవిధంగా యువజన కాంగ్రెస్ నాయకులు ప్రత్యేకంగా కత్తిని బహుకరించి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి. వేణుగోపాల్, పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం, సదా శివారెడ్డి,కోట్ల.రవీందర్ రెడ్డి,ఎండి. గౌస్, బోయ శరణప్ప, మనోహర్ గౌడ్, సరాఫ్ నాగరాజు మరియు వివిధ మండలాల అధ్యక్షులు నరహరి, బాల్ రెడ్డి, వీరన్న,రవీందర్, కౌన్సిలర్లు మహేష్, రాజేశ్వరి,నారాయణమ్మ, జొన్నల అనిత సుభాష్, వరలక్ష్మి కార్తీక్, అమీరుద్దీన్ సరిత సతీష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, లతో పాటు నియోజకవర్గం లోని అన్ని మండలాల సింగిల్ విండో చైర్మన్లు, జిల్లా మహిళా అధ్యక్షురాలు ప్రసన్న రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# తప్పుల్లేని ఓటరు జాబితాకు సహకరించాలి

**మొదటి పేజీ తరువాయి..**

స్పెషల్ సమ్మరి రివిజన్ 2025లో భాగంగా మంగళవారం స్థానిక కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే లోకల్ బాడీస్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించుకునేందుకు సహకరించాలని సూచించారు. అక్టోబర్ 18 వరకు బి ఎల్ ఓ లు ఇంటింటి సర్వే నిర్వహించి కొత్త ఓటర్ల పేర్లు నమోదు, మరణించిన లేదా షిఫ్ట్ అయిన ఓటర్ల పెర్లు తొలగింపు, మార్పు చేర్పుల నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఇదే సమయంలో ప్రతి పార్టీ నుండి ఒక బూత్ లెవల్ ఎజెంట్ ను నియమించి బిఎల్ఒలు చేసే పనిని పర్యవేక్షణ చేస్తే జాబితా తప్పులు లేకుండా రూపొందించవచ్చు అన్నారు. బిఎల్ఏ ల జాబితాను కలెక్టరేట్ కు సమర్పించాలని అదేవిధంగా మీ దృష్టిలో ఉన్న సమస్యలు ఒకరికి ఒకటి కంటే ఎక్కువ ఓటు కలిగి ఉండటం, చనిపోయిన లేదా షిఫ్ట్ అయిన వారి పేర్లు జాబితా నుండి తొలగించకపోవడం, రెండు కిలోమీటర్లు కంటే ఎక్కువ దూరం పోలింగ్ కేంద్రం ఉండటం ఇతరత్రా ఏ సమస్య ఉన్నా ప్రతిపాదనలు ఇవ్వాలని వాటి పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, ఆర్డీఓ పద్మావతి, ఎలక్షన్ సెక్షన్ సుపరిండెంట్ కిషన్ నాయక్, పొలిటికల్ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ నుంచి రాజేంద్రప్రసాద్ యాదవ్, వేనా చారి, సిపిఐ ఎండి జబ్బార్, బిఆర్ఎస్ సయ్యద్ జమీల్, బిజెపి డి కుమారస్వామి, ఎంఐఎం ఎండి రహీం, లోక్సత్తా గంధం నాగరాజు, టిడిపి డి. బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# విధులు చేపట్టిన డాక్టర్ శ్రీ హరినాథ్ రెడ్డి

**పెబ్బేరు ఆగస్టు 20 (జనం సాక్షి)**



పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతన డాక్టర్ శ్రీహరినాథ్ రెడ్డి సార్ నియమితులైనారు. వారు గతంలో పానగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. మంగళవారం పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులకు హాజరై వైద్య సిబ్బందితో ముఖాముఖి పరిచయం చేసుకొని, సీజనల్ వ్యాధుల గురించి, జ్వరం సర్వే గురించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. గత ఆరు నెలలుగా డాక్టర్ లేకపోవడంతో ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్ చంద్ర శేఖర్, హెల్త్ సూపర్వైజర్ స్టాఫ్ అమృతమ్మ, నీలమ్మ, స్వరూప రాణి, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, మరియు ఓపి సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులపై నెల వారి సమీక్ష

అలాగే జిల్లాలో తమ తమ పోలీస్ స్టేషన్ పరిదిలలో కల సమస్యాత్మక గ్రామాలను పోలీస్ అధికారులు సందర్శించాలని ట్రబుల్ మాంగర్స్ తరచుగా తగాదాలకు, నేరాలకు పాల్పడేవారిపై నిఘా ఉంచాలని పీస్ కమిటీ మీటింగ్‌లు ఏర్పాటు చేసి మండపాల నిర్వాహకులతో మాట్లాడాలని అన్నారు. ఆదేవిదంగా జిల్లాలో ఎక్కువగా నేరాలు జరిగే ప్రాంతాల్లో హాట్ స్పాట్ లను ఏర్పాటు చేసి అదునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి క్రైమ్ మ్యాపింగ్ తయారు చేసి అక్కడ నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలను సిబ్బందికి తెలియజేయడం జరిగింది. అలాగే గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి ఏ ఏ అంశాలు కోడికరించాలి తదితర అంశాల గురించి వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో పని చేసి జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి. పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలి. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలి, కేసుల చేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలి, పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి ఛాలెంజ్ గా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలి, క్రైమ్ అగెనెస్ట్ ఉమెన్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. రిసెప్షన్, క్రైమ్ వర్టికల్, టెక్ టీమ్, స్టేషన్ రైటర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్, తదితర వర్టికల్, విధులు నిర్వహించే అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేస్తూ వారి యొక్క పనితనాన్ని మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి సిసి కెమెరాల ఆవశ్యకత గురించి గ్రామాలలో పట్టణాలలోఆయా గ్రామాల పోలీస్ అధికారులు సిబ్బంది ప్రోయాక్టివ్ పోలీస్ సింగ్ విధులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ తూప్రాన్ డిఎస్పి వెంకట రెడ్డి, మెదక్ డిఎస్పి ప్రసన్న కుమార్, సైబర్ క్రైమ్ డిఎస్పి సుభాష్ చంద్ర బోస్, జిల్లా సిఐలు ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్‌కు రానున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**మహబూబ్ నగర్ ఆగస్టు 20 (జనం సాక్షి)**



ఈనెల 21న రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మహబూబ్ నగర్ జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం, పర్యవేక్షణకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి ఉదయం 8 గంటల 45 నిమిషాలకు దొడ్డలోనిపల్లి సమీపంలో ని పిల్లల మర్రి పార్కులో పిల్లలమర్రి ప్రాజెక్టు ను (పిల్లల మర్రి చెట్టు) ప్రారంభించనున్నారని, ఉదయం 9:15 నిమిషాలకు మయూరి ఎకో పార్కుహిల్ పాయింట్‌లోని ఎకో టూరిజం సఫారీని సందర్శించనున్నారని, ఉదయం 11:15 గంటలకు కొత్త బస్టాండ్ సమీపంలో నిర్మిస్తున్న 3 స్టార్ హొటల్‌పై సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తారని, ఉదయం 11:45కు శిల్పారామం సందర్శిస్తారని తెలిపారు .అనంతరం మధ్యాహ్నం 12 :15 గంటల నుండి మధ్యాహ్నం 1:30 వరకు సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని, అనంతరం మంత్రి 1:30కి తిరిగి హైదరాబాద్ వెళ్తతారని కలెక్టర్ పేర్కొన్నారు.

# ఆర్టీసీ బస్సులో మహిళ ప్రసవం

## కండక్టర్‌ను ఘనంగా సన్మానించిన ఆర్టీసీ ఎండీ

**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 20 (జనం సాక్షి)**

టీజీఎస్ ఆర్టీసీ గద్వాల డిపో బస్సులో గర్భిణికి పురుడు పోసి మానవత్వం చాటుకున్న సంస్థ సిబ్బందిని యాజమాన్యం అభినందించింది. హైదరాబాద్ బస్ భవన్‌లో మంగళవారం సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ గద్వాల ఆర్టీసీ డిపోకు చెందిన కండక్టర్ భారతీ, డ్రైవర్ అంజి, స్టాఫ్ నర్సు అలివేలు మంగ లను ఘనంగా సన్మానించారు.ఆర్టీసీ బస్సులు, బస్ స్టేషన్?లలో పుట్టిన పిల్లలకు జీవిత కాలపు ఉచిత బస్ పాస్?ను ఇవ్వాలని గతంలో యాజమాన్యం



తీసుకున్న నిర్ణయం మేరకు గద్వాల ఆర్టీసీ బస్సులో జన్మించిన చిన్నారికి బర్త్ డే గిఫ్ట్ గా లైఫ్ టైం ఫ్రీ బస్ పాస్?ను మంజూరు చేస్తున్నట్లు సజ్జనార్ తెలిపారు. సోమవారం గద్వాల మండలం కొండపల్లికి చెందిన నిండు గర్భిణీ సంధ్య గద్వాల నుండి వనపర్తికి హెల్త్ చెకప్ కోసం గద్వాల ఆర్టీసీ బస్సులో వెళ్తుండగా పురిటి నొప్పులు తీవ్రమయ్యాయి. గమనించిన మహిళా కండక్టర్ భారతి, స్టాఫ్ నర్సు అలివేలుమంగ, ప్రయాణికుల సహాయంతో బస్సులోనే ప్రసవం చేయగా సంధ్య పండంటి ఆడబిడ్డకు జన్మించిన సంగతి తెలిసిందే. ఇందుకుగాను ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ బస్సులో గర్భిణికి పురుడు పోసి మానవత్వం చాటుకున్న సిబ్బందికి, స్టాఫ్ నర్సును సన్మానించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ కు కండక్టర్ భారతి రాఖీ కట్టారు. ఈ కార్యక్రమంలో గద్వాల ఆర్టీసీ డీఎం సీహెచ్ మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఏఐటీయూసీ సమ్మె నోటీస్ ధర్నా



**మఖ్తల్ ఆగస్టు 20 (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల మందికి పైగా ఉన్న మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు భవిష్యత్తులో చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా నేడు నారాయణపేట జిల్లా విద్యాశాఖ అధికారి డిఇఓ కు సమ్మె నోటీసు ఇవ్వడంకై చేపట్టబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐటియుసి నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు పి వెంకటేష్ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మక్తల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం హయాంలో పెంచిన మధ్యాహ్న భోజన పథక కార్మికుల వేతన జీవో అమలు జరగడంలేదని, ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో మెస్ మెనూ చార్జీలను కూడా పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన 10000 రూపాయల గౌరవ వేతనం చెల్లించాలని, మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పిఎఫ్ ఈఎస్ఐ గ్రాట్యూటీ పెన్షన్లతోపాటు కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, గత నాలుగు దశాబ్దాలుగా దేశ వ్యాప్తంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నా పాలక ప్రభుత్వాలు నిమ్మకు నీరు వచ్చినట్లుగా వ్యవహరించడం సరైన కాదని అన్నారు. ఇప్పటికైనా కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకపోతే ఏఐటియుసి ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధమవుతామని వెంకటేష్ పిలుపునిచ్చారు. నారాయణ పేట జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయం ముందు జరిగే సమ్మె నోటీసు ధర్నా కార్యక్రమానికి కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా నాయకులు సంతోష్, శివయ్య ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షురాలు సరోజనమ్మ, ఏఐటీయూసీ కార్మిక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి

## జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

జనవరి 1వ తేది 2025 ఆధారంగా చేపట్టనున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ 2025 పై మంగళవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20 నుండి బి ఎల్ వో లు



ఇంటింటి పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టారని 18 సంవత్సరాలు పైబడిన వారిని కొత్త ఓటర్లుగా నమోదు చేయడం, ఓటరు జాబితాలో సవరణలు చేయడం వంటివి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సైతం రాజకీయ పార్టీలు సహకారం అందించాలని కోరారు. కొత్త ఓటర్ల నమోదు, ఓటరు జాబితాలో సవరణలు, మార్పు చేర్పులు, జాబితాలో చనిపోయిన వారి పేర్లను, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పు, తప్పులను సరిదిద్దడం వంటివి తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి ఎం.డి ఇద్రిస్, బిజెపి నుండి రాజేందర్ రెడ్డి, సిపిఐ నుండి బాలకిషన్, సిపిఐఎం నుండి కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పసివాడి ప్రాణాలు కాపాడిన సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు టంకార శివప్రసాద్ యాదవ్ ఓం పాజిటివ్ రక్తాన్ని దానం చేసి పథకం నెలల బాబు ప్రాణాలను కాపాడారు . వివరాల్లోకి వెళితే మంగళవారం వనపర్తి జిల్లా కల్వరాల గ్రామానికి చెందిన 11 నెలల చిన్న బాబూ అనారోగ్యంతో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ వి ఎస్ ఆసుపత్రిలో చేరారు. బాబుకు వైద్య పరీక్షలు నిర్వహించిన రక్తం చాలా తక్కువగా ఉందని ఓం పాజిటివ్ రక్తం కావాలని వైద్యులు బాబు కుటుంబ సభ్యులకు తెలిపారు. దీంతో ఈ విషయం తెలుసుకున్న "సహాయ ఫౌండేషన్" వ్యవస్థాపక అధ్యక్షులు టంకరి శివప్రసాద్ యాదవ్ వెంటనే మహబూబ్ నగర్ రామచంద్రపూర్ గ్రామం నుంచి ఆస్పత్రికి చేరుకొని "ఓంపాజిటివ్" రక్తదానం చేసి పేషెంట్ బాబు ప్రాణాలు కాపాడారు. 42 సార్లు రక్తదానం చేసినట్లు అయింది . నా రక్తదానం వల్ల మరొకరి ప్రాణాలు కాపాడడం నాకు ఎంతో ఆనందంగా ఉందని కంకర శివప్రసాద్ యాదవ్ తెలిపారు.



# లయన్స్ క్లబ్ సేవాలు జిల్లా నలుమూలల విస్తృతం చేయాలి

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

లయన్స్ క్లబ్ సేవాలు పల్లెప్రాంతల్లో కూడా క్యాంపులు నిర్వహించి పేదప్రజలకు సేవలు అందించాలని లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనియమని ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి జన్మదినం సందర్బంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సిటిజన్ క్లబ్‌లో నిర్వహించిన ఉచిత అక్యూ ప్రెషర్ మ్యాగ్నెటిక్ శిబిరాన్ని ఆమె ప్రారంబించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి వైదిక పాఠశాలలో 300విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి చేశారు అదేవిదంగా సాయి ఆసుపత్రిలో జనరల్ ఫిజిషియన్ గందె కార్తీక్ 200 మందికి ఉచితంగా మధుమేహ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు న్యూట్రేషన్ క్లినికల్ డైట్ పేద విద్యార్థికి 50,000రూపాయలు ఆర్థిక సహాయం అందించి, మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చేర్ పర్సన్ గందె అనసూయ, కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి, లయన్స్ క్లబ్ పాస్ట్ గవర్నర్ హరి నారాయణ్, బట్టడ్ శ్రీనివాస్ , లాహోటి సాయినాథ్ రవి గౌడ్, గందె ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# పోచమ్మ బోనాలు ఉత్సవాల్లో పాల్గొన్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

**మహబూబ్ నగర్ రూరల్ ఆగస్టు 20 (జనం సాక్షి)**

జడ్చర్ల లోని కావేరమ్మ పేట పోచమ్మ తల్లి బోనాల పండుగ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్చర్ల పట్టణ ప్రజలందరికి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ప్రజలపై అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. స్థానికులు మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ను కాలువ దు ఘనంగా సన్మానించి, అమ్మ వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు .

# దినపత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండాలి

**వీపనగండ్ల, ఆగస్టు 20 (జనం సాక్షి).**



వీపనగండ్ల మండల కేంద్రంలో మంగళవారం అక్షర విజేత దినపత్రిక ను ఎస్సై నందికర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వార్త దినపత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాలని ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారులకు తెలియజేస్తూ.. ఫోర్త్ ఎస్టేట్‌గా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్థానిక ఎస్. రవీందర్ రెడ్డి, బసవరాజు గౌడ్, వైయస్ వెంకటయ్య, ముంత రాజు, ముదిగొండ గోపి, కొల్లాపూర్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చాపల సాయిబాబు, రఘు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మీసాల నాగరాజు, చిన్నారెడ్డి, సిపిఎం గ్రామ నాయకులు జక్కుల ఆశన్న, కటిక రఘు, జింకల వెంకటస్వామి, రామకృష్ణ, కానిస్టేబుల్ వెంకటేష్ నాగేష్ జనం సాక్షి, సూర్యనారాయణ క్యూ న్యూస్, శశిధర్ గౌడ్ అక్షర విజేత, బాలస్వామి వార్త దినపత్రిక విలేకరులు పాల్గొన్నారు.



## వివేకానంద విగ్రహ ఏర్పాటుకై ఎమ్మెల్యేను కలిసిన ఏబీవీపీ సభ్యులు

### విగ్రహ ఏర్పాటుకు తనవంతుగా పూర్తి సహకారం అందిస్తానని హామీ

**మఖ్తల్ ఆగస్టు 20 (జనంసాక్షి)**

మఖ్తల్ పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో స్వామి వివేకానంద విగ్రహ నిర్మాణానికి సహకరించాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని కలిసి ఎబివిపి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మంగళవారం మక్తల్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఏబీవీపీ, హిందు ధార్మిక సంస్థల ప్రతినిధులు ఎమ్మెల్యేను కలుసుకుని వినతి పత్రం అందజేయగా ఆయన స్వామి వివేకానంద విగ్రహ ఏర్పాటుపై సానుకూలంగా స్పందించారు. మహనీయుల విగ్రహాల ఏర్పాటు ద్వారా భావితరాలకు వారి మార్గదర్శనాన్ని అందించడం శుభపరిణామామని అన్నారు. స్వామి వివేకానంద విగ్రహ ఏర్పాటుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తన పరిమితులలో పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీ ఇతరత్రా అనుమతులకు సంబంధించిన వ్యవహారాన్ని పూర్తి చేయాలని తెలియచేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రామకృష్ణ మిషన్ , హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులు శాలువాతో ఎమ్మెల్యేను సత్కరించారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో రామకృష్ణ మిషన్, కిసాన్ సంఘ్, ఏబీవీపీ, ధార్మిక సంస్థల ప్రతినిధులు కావలి వెంకటేష్ ప్రతాప్ రెడ్డి, చిట్యాల ఆంజనేయులు, కుర్మయ్య, వినయ్, వంశీ, సురేష్, వినయ్, నిఖిల్, నిహాల్,సందీప్, ఎబివిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## డబ్బులు ఇవ్వకుండా మోసం చేసిన ఇటుక బట్టి సెట్, మేస్త్రీలపై చర్యలు తీసుకోండి

**మల్దకల్ ఆగస్టు 20 (జనంసాక్షి)**

మండల పరిధిలోని నాగర్ దొడ్డి గ్రామానికి చెందిన మేస్త్రి దుబ్బరాజు, సెట్ చింతల్ తిమ్మప్ప, అంతటి మల్లేష్ లుఇటుక లేబర్‌లను మోసం వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అచ్చంపేటకు చెందిన అంతటి మల్లేష్ ఇటుక పని చేయించుకొని లేబర్ లకు డబ్బులు ఇవ్వకుండా మోసం చేసి బెదిరిస్తున్నట్టు వారు ఆరోపించారు. నాగర దొడ్డి గ్రామానికి చెందిన రాజనందన్‌కు 80000 వేల, ప్రభాకర్ కు 35000, అడ్డకుల ప్రభాకర్‌కు 35000, తిమ్మప్పకు 10000, కొత్తపాలెం కృష్ణకు 75000, లాలన్నకు 54000 రూపాయలు వాళ్ళు పని చేసి కష్టము చేసి ఎండనకా, వాన అనక వెళ్లుబాటు డబ్బులు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారు. దాదాపు 7 నెలలు కష్టం చేసి మా రెక్కలుమా శరీరం అంతా అలసి పోయి చాలా కష్టం చేసి పని చెస్తే డబ్బుల ఇవ్వకుండా మమ్మల్ని చాలా విధాలుగా బాధ పెడుతున్నారు. దయచేసి మా డబ్బులు మాకు ఇప్పించి మా సమస్య పరిష్కారం చేయగలరని విజ్ఞప్తి చేస్తున్నాము.ఇటుక బట్టి సెట్ అంతటి మల్లేష్ మేస్త్రి నాగరదొడ్డి దుబ్బరాజు, చింతాల్ తిమ్మప్ప మీద చర్యలు తీసుకోవాలని మా డబ్బులు మాకు తిరిగి ఇప్పించాలిని బాధితులు రాజనందం,ప్రభాకర్, అడ్డాకుల ప్రభాకర్, తిమ్మప్ప, కోతపాలెం కృష్ణా,లాలాన్నలు తమ గోడును మీడియాతో విన్నవించారు.

## రిజర్వేషన్లు పెంపునకై కల్వకుర్తిలో మహాధర్నా

### తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ యాదవ్

**కల్వకుర్తి ఆగస్ట్ 20(జనం సాక్షి)**

కల్వకుర్తి పట్టణం యుటిఎఫ్ భవనంలో సమగ్ర కుల గణన, స్థానిక సంస్థలలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు పెంపుకి రౌండ్ టేబుల్ సమావేశం బీసీ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ సింహాద్రి ప్రొఫెసర్ నాగుల వేణు రావడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ



అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపనే సమగ్ర కులగణ చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థలలో ఇస్తామని చెప్పడం జరిగింది అని అన్నారు. ప్రభుత్వ కాంట్రాక్టులలో బీసీలకు రిజర్వేషన్ రాష్ట్ర బడ్జెట్లో ప్రతి సంవత్సరం 20,000 కోట్లు కేటాయిస్తామని చెప్పడం జరిగింది. కానీ ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నది అని అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రం నుండి మీరు ఇచ్చిన మాట మీద కట్టుబడి ఉండకపోతే రాష్ట్ర వ్యాప్తంగా బీసీ మహాసభ ఉద్యమం వస్తుంది అని తెలిపారు. వచ్చేనెల మొదటి వారంలో కల్వకుర్తిలో మహాధర్నా నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గోపాల్, మాజీ సర్పంచి లాల్కోట జంగయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు లాలు యాదవ్ ,చారగొండ మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య, యాదవ్ బీసీ సంఘం జిల్లా నాయకుడు గంగాధర్, రూక్కయ్య యాదవ్ ,యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్, రజక సంఘం నాయకులు సురేందర్, టిఆర్ఎస్ నాయకులు అనిల్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాల్సిస్ కేంద్రం ఏర్పాటు చేయాలి

### తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు మధుసూదన్ రెడ్డి

**మక్తల్ ఆగస్టు 20 (జనంసాక్షి)**

మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రము ఏర్పాటు చేయాలని తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మక్తల్ ప్రాంతము కర్ణాటక సరిహద్దులో కలదు కృష్ణ, మాగనూర్, మక్తల్ డయాలసిస్ పేషంట్లు 50 కిలోమీటర్లు బస్సుల్లో ప్రయాణం చేసి నారాయణపేట ఆసుపత్రికి వెళ్లి రక్త శుద్ధి చేసుకొనవలసి వస్తుంది. పేషెంట్లు పోవడానికి చేతకాక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. వారు వారానికి రెండుసార్లు మూడుసార్లు పోవాల్సి వస్తుంది అక్కడ కూడా నాలుగైదు షిఫ్టుల ప్రకారం పేషెంట్లు ఉదయం నుండి సాయంత్రం వరకు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. ఉదయము వెళ్ళిన



పేషెంట్లు సాయంత్రం తిరిగి రావడానికి కూడా చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కావున మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రభుత్వంతో చర్చలు జరిపి మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకొని డయాలసిస్ రోగులను ఆదుకోవాల్సిందిగా కోరారు.

## విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మఖ్తల్ ఆగస్టు 20 (జనంసాక్షి)**

మహిళలు, విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని షీ టీం పోలీసులు తెలిపారు. అపరిచిత వ్యక్తుల పట్ల ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన టి సేఫ్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చని షీ టీం పోలీసులు బాలరాజు, సమీనా చెన్నయ్య తెలిపారు. మంగళవారం రోజు మక్తల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిరోజు స్కూలు, కళాశాలకు వచ్చే విద్యార్థులు, మహిళలు టీ సేఫ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ప్రయాణం చేసే సమయంలో తప్పక ఉపయోగించుకోవాలని తెలిపారు. మహిళలు, బాలికలు ఎక్కువగా తెలిసిన వారితోనే



వేధింపులకు గురవుతున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, ధైర్యంగా ఉండి షి టీమ్ పోలీసులకు సెల్ 8712670398 కి లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతానని తెలిపారు. ఆకతాయిల ఆట కట్టించి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని పోలీసులు సూచించారు. అలాగే విద్యార్థులు సెల్ఫోన్ వినియోగానికి దూరంగా ఉండాలని సెల్ ఫోన్ ఉపయోగించడం వల్ల సమయం వృధా తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదని సెల్ఫోన్లో తమ ఫోటోలను అప్లోడ్ చేస్తే వాటిని అదునుగా చూసుకుని సైబర్ నేరగాళ్లు డిపి లను అశ్లీలంగా తయారు చేసి మోసం చేస్తారని కావున అలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు చదువుపై దృష్టి సాధించాలని కోరారు. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు అనేక రకాలుగా మోసాలు చేస్తున్నారని అలాంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు షీ టీం పోలీసులు బాలరాజు, సమీనా, చెన్నయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షూ పంపిణీ చేసిన జడ్చర్ల ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

జడ్చర్ల నియోజకవర్గంలోని మాచారం ప్రాథమిక పాఠశాలలో , కొడ్గల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మంగళవారం ఎమ్మెల్యే కానుక కింద షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు. విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని, పాఠశాలకు, వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించాలని ఆయన కోరారు. అనంతరం జడ్చర్ల మండలంలోని మాచారం గ్రామంలో నూతనంగా నిర్మించిన వాల్మీకి గుడిని ఆయన సందర్శించారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**శ్రీరంగాపూర్ ఆగస్టు 20 జనం సాక్షి.**
శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సాంకేతిక విప్లవ పితామహుడు 80వ జయంతి వేడుకలు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి.రాములు యాదవ్ మరియు పట్టణ అధ్యక్షులు గోవింద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్ శ్రీరంగాపూర్ టౌన్ అధ్యక్షుడు బి. కుమ్మరి గోవిందు, కంబలాపూర్ మాజీ ఎంపిటిసి ఎల్లస్వామి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శటమోని రామచంద్రి , పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు, పట్టణ వైస్ ప్రెసిడెంట్ రామరాజు తాటిపాముల రంజిత్, బొక్కలయ్య ,సాయన్న, కుమ్మరి శేఖర్, వెంకటయ్య, పి. శ్రీను,నాగరాజు,నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**వనపర్తి,ఆగస్టు20 (జనంసాక్షి):**
విప్లవాత్మకమైన సంస్కరణలు చేపట్టిన మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ సాధించారని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చీర్ల విజయచందర్ అన్నారు.వనపర్తి జిల్లా కేంద్రంలో మంగళవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80 వ జయంతి వేడుకలు జరిగాయి. స్థానిక రాజాగారి బంగ్లా సమీపంలో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి చీర్ల విజయ్ చందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ బి .వెంకటేశ్వర్లు, చీర్ల సత్యం సాగర్, నక్క రాములు, సుమిత్ర యాదగిరి, లక్ష్మీ రవి యాదవ్ ,భువనేశ్వరి శ్యామ్, జయసుధ మధు గౌడ్, విభూతి నారాయణ, సత్యమ్మ శరవంద, చంద్రకళ ,జంపన్న, భాష నాయక్, వినోద్ ,వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ,మహిళ, వికలాంగుల మత్స్యకార, సోషల్ మీడియా, యువజన కాంగ్రెస్, ఐఎన్ టి యుసి, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



**మహబూబ్ నగర్ ఆగస్టు 20 (జనం సాక్షి)**
రాజీవ్ గాంధీ 80 వ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని జల సౌధ (అశోక్ టాకీస్ చౌరస్తా) దగ్గర దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డితో కలిసి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మంగళవారం నూతనంగా ఏర్పాటు చేసిన దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ భారతదేశానికి ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధిని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, నాయకులు ఎన్ పి వెంకటేష్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాధా అమర్, బెక్కెరి అనిత, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్ పాల్గొన్నారు.



**మహబూబ్ నగర్ రూరల్ ఆగస్టు 20 (జనం సాక్షి)**
రాజీవ్ గాంధీ మిస్టర్ క్లీన్ ప్రధానిగా భారతదేశంలో పేరు తెచ్చుకున్నారని డిసిసి ప్రధాన కార్యదర్శి బంగ్లా రవీందర్ రెడ్డి అన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80 వ జయంతి సందర్భంగా నవాబుపేట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్రయ్య ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ మిస్టర్ క్లీన్ ప్రధానిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, ఎండి షబ్బీర్, తిరుపతయ్య, శివరాములు, అజహర్, శ్రీహరి, బంక శ్రీను, కొండల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



**మక్తల్ ఆగస్టు 20 (జనంసాక్షి)**
మక్తల్ పట్టణంలో దివంగత మాజీ భారత ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి హజరారయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన రాజీవ్ గాంధీ చిత్రపటానికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**గండీడ్ ఆగస్టు 20 (జనం సాక్షి)**
దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మంగళవారం గండీడ్ మండలం వెన్నచేడ్ గ్రామములో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆశన్న, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కొట్యా నాయక్, మాజీ సర్పంచులు గోపాల్, లక్ష్మారెడ్డి, చిన్నయ్య, పులిందర్ రెడ్డి, రాములు గౌడ్, శరణప్ప, గువ్వల వెంకటయ్య, రవీందర్ గౌడ్, దొడ్డె రాములు , లక్ష్మారెడ్డి, మధు సుదన్ రెడ్డి, మంగలి నరేష్ తదితరులు పాల్గొన్నారు .



**మిడ్జిల్ ఆగస్టు 20 (జనం సాక్షి)**
మిడ్జిల్ మండల కేంద్రంలో మంగళవారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి నీ కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రధాని పదవికి వన్నెతెచ్చిన నాయకుడు రాజీవ్ గాంధీ అని దేశం కోసం ప్రాణాలర్పించిన మహా నాయకుడు రాజీవ్ గాంధీ అని ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్వాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గౌస్, నాయకులు సాయిలు, వెంకటేష్ గౌడ్, అశోక్, బీరయ్య, వెంకటయ్య, శ్రీనివాస్ నాయక్, కృష్ణ యాదవ్,జహీర్, పర్వతాలు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



**చేర్యాల ఆగస్టు 20 (జనంసాక్షి) :**
మాజీప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను మంగళవారం చేర్యాల మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ..దేశానికి కాంగ్రెస్ పార్టీతోనే స్వేచ్ఛ, సుభిక్ష పరిపాలన వస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**కోహెడ ఆగస్టు 20:(జనంసాక్షి ):**
భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలను మంగళవారం మండల కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో ఎన్నో ప్రజాయోపకరమైన కార్యక్రమాలు చేసారని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకటస్వామి, మాజీ సర్పంచ్ లు దొమ్మాట జగన్ రెడ్డి, శెట్టి సుధాకర్, యువత అధ్యక్షులు దూలం శ్రీనివాస్, ఎస్సి సెల్ అధ్యక్షులు చింతకింది శంకర్, ఉపాధ్యక్షులు గూడ స్వామి, సీనియర్ నాయకులు బందెల బాలకిషన్, ఇల్లందుల శ్రీనివాస్ గౌడ్, రాజు, తిరుపతి, శంషీర్, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వరుస దొంగతనాలతో గ్రామాల్లో భయాందోళనలు

## ఫిర్యాదు చేసిన పట్టించుకోని పోలీసులు

**మునిపల్లి,ఆగస్టు 20:(జనం సాక్షి):**
మండలంలో గత రెండు నెలలుగా వరుస దొంగతనాలు జరుగుతుండటంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. తాళాలు వేసిన ఇళ్లనే టార్గెట్‌గా చేసుకుని పట్టపగలు ఇళ్ల తాళాలు పగులగొట్టి డబ్బులు దోపిడీ చేస్తున్నారు. రాత్రి సమయంలో మేకలు, ఎద్దులు దొంగతనం చేస్తున్నారు. గత వారం రోజుల క్రితం అల్లాపూర్ కు చెందిన వెంకట్ రెడ్డి ఇంటి తాళం పగులగొట్టి రూ..లు 40వేలు దోచుకుపోయారు. ఇది జరిగిన రెండు రోజులకు అదే గ్రామంలో కరకనెల్లి రాజు కు చెందిన రెండు మేకలు చోరికి గురైయ్యాయి. అనంతరం తక్కెడపల్లిలో గొల్ల అంతమ్మ ఇంట్లో 15వేల రూపాయలు దొంగిలించారు. రెండు నెలల క్రితం అల్లాపూర్ లో గడ్డమీది నాగయ్యకు చెందిన రెండు వ్యవసాయం ఎద్దులను దొంగిలించారు. చిన్నచెల్మెడ మాజీ సర్పంచ్ విజయ్ భాస్కర్ వ్యవసాయక్షేత్రంలో నుంచి మూడు మేకలు,అదే గ్రామంలో మంగలి దశరథ్ మూడు మేకలు,గడ్డమీది మల్లయ్య కు చెందిన రూ..లు లక్షన్నర విలువ గల రెండు ఎద్దులను చోరీ చేశారు.కాగా దొంగతనం జరిగినట్టు బుదేరా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికి పోలీసులు నేటికి విచారణ చేసిన పాపాన పోలేదని బాధితులు వాపోయారు. ఇకనైనా దొంగతనాలకు పాల్పడుతున్న వారిని పట్టుకుని శిక్షించి, దొంగతనాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## అదనపు కలెక్టర్ మిట్టల్ బదిలీ

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ బదిలీ అయ్యారు. మంగళవారం ఆరుగురు ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.అందులో నారాయణపేట అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ బదిలీ అయ్యారు.ఆయనను ఎచ్ఎండబ్ల్యుఫ్ ఈడిగా బదిలీ చేశారు.




## ఆశా కార్యకర్తల ఆధ్వర్యంలో రక్షాబంధన్

**మహబూబ్ నగర్ ఆగస్టు 20 (జనం సాక్షి)**
మహబూబ్ నగర్ పట్టణంలోని ఆశా కార్యకర్తలు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కౌన్సిలర్ జాజి మొగ్గ నర్సింహులు, ఆశా కార్యకర్తలు యాదమ్మ, పద్మ, భాగ్య, ఖాజా బీ, చుక్కమ్మ, సాధన, సునీత, రాధా పాల్గొన్నారు.

## సిఎంకి రాఖీ కట్టిన సరిత

**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 20 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత మంగళవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.